

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 02 నవంబర్ 2025 పేజీలు 8




- జిల్లా యంత్రాంగం భరోసా ఇస్తోంది
- తగిన తేమ శాతం వచ్చాకే కొనుగోలు కేంద్రాలకు తరలించాలి
- జిల్లాలో తడిసిన ధాన్యం 4600 మెట్రిక్ టన్నులు
- అందులో 2,653 మెట్రిక్ టన్నుల కొనుగోలు చేశాం
- అధికారుల పర్యవేక్షణతో సజావుగా కొనుగోలు ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## నల్లగొండ జిల్లాలోని రైతులు

# అధైర్యపడొద్దు

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
మొంథా తుఫాన్ ప్రభావంతో నల్లగొండ జిల్లాలోని పది మండలాల పరిధిలో కొంతమేరకు తడిసినటువంటి వరి ధాన్యం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలోని వివిధ కొనుగోలు కేంద్రాల్లో సుమారు 4,600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం తడిసినట్లు పేర్కొన్నారు.రైతులు స్వయంగా ఆ ధాన్యాన్ని కొంతమేరకు ఆరబెట్టినప్పటికీ, రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు సుమారు 2,653 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా, ఆ ధాన్యం విక్రయిం చిన రైతుల వివరాలను టాబ్ ఎంట్రీల ద్వారా నమోదు చేసి, వారికి రావలసిన మొత్తం డబ్బులను వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయబడిందన్నారు.రైతులు అధైర్య పడవద్దని జిల్లా యంత్రాంగం భరోసా ఇస్తోందని,రైతులు తమ పంటను సరైన విధంగా ఆరబెట్టి, తగిన తేమ శాతం వచ్చిన తరువాత కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కోరారు.జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ నిర్వాహకులకు తగు సూచనలు ఇస్తున్నారని. తనతో పాటు అదనపు కలెక్టర్ స్వయంగా పర్యవేక్షణ చేయడంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని ఆమె వెల్లడించారు.

## అలంకారప్రాయంగా తెలంగాణ

# క్రీడా ప్రాంగణాలు




**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను విద్యలో అంతర్భాగం చేయాలని పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచి దానిని విద్యా ప్రణాళికలో తప్పనిసరిచేసి ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ క్రీడా పాలసీ 2025 ను అమల్లోకి తెచ్చింది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా పరిస్థితి ఉంది.నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నేడు అధికారుల పర్యవేక్షణలేక వెలవెలబోతున్నాయి. మున్సిపా లిటీ పరిధిలో వార్డుకు ఒక క్రీడా ప్రాంగణం ఉండాల్సి ఉండగ నందికొండ మున్సి పాలిటీలో ఒకటో వార్డులో (మిగతా వార్త 2వ పేజీలో)

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**



తిరిగి వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు.శనివారం ఆమె తిప్పర్తి మండలం, చిన్న సూరారం గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం తేమశాతాన్ని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం కుప్పలను పరిశీలించారు.ధాన్యం కేంద్రాల నిర్వాహకులు ,రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, సరైన తేమశాతం వస్తే నాణ్యత ప్రమాణాలతో ఉంటే వెంటనే కాంటా వేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. తిరిగి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కువ రోజులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఉంచవద్దని చెప్పారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పె షల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షించారు.నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడంజరిగిందని, కేటగిరీ ఎలో 1987కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సిలో 1987నుంచి2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి ఎ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి సి క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఎ కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు.ఓటర్ లిస్టుల జాబితాకు సంబంధించిన 6.7.8 ఫారములను త్వరగా ఎంక్వయిరీ చేసి ఏడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఓ లను నియమించాలని,బి ఎల్ ఓ లు యాప్ ద్వారా ఎప్పటికప్పుడు వివరాలను పొందుపరచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్, కోదాడ ఆర్డీవో సూ ర్యనారాయణ, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, సూర్యాపేట ఎమ్మార్వో కృష్ణయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిండెంట్ సంతోష్ కిరణ్, ఎలక్షన్ డి టి వేణు పాల్గొన్నారు.

# మట్టిలో కూరుకుపోయిన ధాన్యం లారీ

## తహసీల్దార్ చొరవతో సమస్య పరిష్కారం

**మునుగోడు,మేజర్ న్యూస్:**

మండలంలోని సింగారం గ్రామంలో సంహిత ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్ పి ఓ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో శుక్రవారం వర్షాల కారణంగా నేల బురదగా మారడంతో ధాన్యం లోడ్ లారీ మిల్లుకు వెళ్ళే క్రమంలో మట్టిలో కూరుకుపోయింది. లారీ కదలకుండా ఇరుక్కుపోయింది.దీంతో ధాన్యం లోడ్ లారి రాత్రి అక్కడే నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్ నెలపట్ల నరేష్ స్పందించి శనివారం ఆ ధాన్యం లోడ్ లారీలో ఉన్న ధాన్యం బస్తాలను ట్రాక్టర్ల లకు బదులయింపు చేయించారుఆయన వెంట చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్ ,పిఎస్ఎస్ డైరెక్టర్ ఉప్పునూతల రమేష్,గ్రామ పరిపాలన అధికారి సాగర్ల లింగయ్య,తాజా మాజీ ఉప సర్పంచ్ వట్టి వెంకట్



రెడ్డి,ఎఫ్పిఓ సీఈఓ కర్నాటి రాంబాబు,కొనుగోలు కేంద్రం డైరెక్టర్ దేప జాన్ రెడ్డి, సెంటర్ ఇంచార్జీ ఉప్పునూతల మహేందర్,రైతులు కుంభం ప్రేమ్ సుందర్ రెడ్డి,కట్టుముళ్ళ శేఖర్ రెడ్డి,కుంభం దయాకర్ రెడ్డి, ఉప్పునూతల చిన్న వెంకన్న, సోమగోని వెంకన్న తదితరులు ఉన్నారు.

## తన్నీరు సత్యనారాయణ రావుకు నివాళులు

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందారు.శనివారం హరీష్ అన్న సేవా సమితి సభ్యులు కోకాపేటలోని వారి నివాసంలో తన్నీరు సత్యనారాయణ రావుకు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హరీష్అన్న సేవాసమితి రాష్ట్ర కోఆర్డినేటర్ నల్గొండ జిల్లా అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ హరీష్ అన్న సేవా సమితి అధ్యక్షుడు జెట్టి గణేష్ ముదిరాజ్,జిల్లా కమిటీ సభ్యులు గోదాల హరీష్ రెడ్డి, మునుగోడు మండల బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు కట్కూరి శంకర్, పార్టీ మండల నాయకులు బొడ్డు రవి, ముప్ప గోవర్ధన్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

---

## చినుకు పడితే చిత్తడే..

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని చండూర్ రోడ్డు నుంచి లక్ష్మీదేవిగూడెం ,కూరగాయల మార్కెట్ కు వెళ్ళే దారి ఏ మాత్రం చినుకులు పడినా దారి మొత్తం చిత్తడిగా మారి ప్రయాణికులు ,కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంద్వారా ప్రతిరోజూ అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ రోడ్డు పరిస్థితి దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలు, మట్టి, నీటి నిల్వల కారణంగా వర్షాకాలంలో ఈ మార్గం ద్వారా వెళ్ళలే కోతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ చండూర్ రోడ్డునుంచి లక్ష్మీదేవిగూడెం, కూరగాయల మార్కెట్ వరకు రహదారి పనులను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. కనీసం మొరం మట్టిని పోయించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## మత్స్యకారులను ఆదుకోవాలి

**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్ :**



అడవిదేవులపల్లి కృష్ణనది తీరం సత్రశాలలో మొంథా తుఫానుకారణంగా మత్స్య కారుల 22మంది పుట్లుగళ్లంత యినవని, నష్టపోయిన మాకు ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందజేయాలని తహసీల్దార్కి మత్సకారులు వినతి పత్రం అందజేశారు.

## తడిసిన పత్తిని కొనుగోలు చేయాలి

**చిట్యాల,మేజర్ న్యూస్:**



మొంథా తుఫాను మూలంగా తడిసిన,రంగు మారిన పత్తిని సిసిఐ అధి కారులు నిబంధనలను సడలించి కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్డిమాండ్ చేశారు. శనివారం నాడు చిట్యాల వ్యవసాయమార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్ .జానయ్యకు మెమోరండం సమర్పిం చారు. క్వింటాల్ పత్తికి మద్దతు ధర 8010రూపాయలు చెల్లించి కొనుగోలు చేయాలని ఆయన మార్కెట్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ ,పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.

## అధ్యక్షుడిగా చింతల ఎల్లేష్ యాదవ్

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని దండు మల్కాపురంలో జరిగిన సమావేశంలో శ్రీ గోపాల కృష్ణ యాదవ సంఘ కమిటీ అధ్యక్షుడిగా చింతల ఎల్లేష్యాదవ్ ను ఎన్నుకున్నారు. అనంతరం మల్లికార్జున దేవాలయ నిర్మాణ నిర్వహణ కమిటీఅధ్యక్షుడిగా ఈడుదులవిజయ్కుమార్ యాదవ్ ఎన్నుకున్నారు. సదర్ ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా ఈడుదుల కేశవులు యాదవ్ ఎన్నుకున్నారు. కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా ఈడుదుల బాబుయాదవ్, ప్రధాన కార్యదర్శి సాగర్ల వినయ్ యాదవ్, కోశాధికారిగా ఈడుదూల ఇంద్రసేన యాదవ్ లను ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో ఈడుదుల హరిప్రసాద్, ఈడుదుల సురేష్ యాదవ్, ఎర్రయ్య యాదవ్, మస్తాన్ బాబు యాదవ్, ఆగయ్య యాదవ్, గోపనగోని పర్వతాలు యాదవ్, గోపి లక్ష్మయ్య యాదవ్, బోయిని లింగస్వామి, నార్లకొండ మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి మైకు బహూకరణ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**



నార్కట్ పల్లి మండలం చిన్నారాయణ పురం గ్రామ శివారులో గుట్టపై వేసిన శ్రీ శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానానికి హౌజా కంపెనీ సౌండ్ సిస్టం రెండు మైకు సెట్ నార్కట్ పల్లికి చెందిన సాయి ఎలక్ట్రికల్యజమాని మేడబోయిన సాయికుమార్ ధర్మపత్ని ప్రసన్న. దేవా లయ ప్రధాన పూజారి సైదాచార్యులకు శనివారం నాడు అందజేశారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం

**చింతపల్లి, మేజర్ న్యూస్:**



మనం పోషకాలతో కూడిన ఆహారం తీసుకుం టేనే సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం కుర్మేడు నవో దయ మోడల్ పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ..మనం తినే ఆహారం ద్వారా అందే పోషకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతుల .జంగయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం. శ్రీశైలం గౌడ్,నాదిరి .శ్రీశైలం,గండేటి .వెంకటయ్య, కుర్మేటి. బ్రహ్మయ్య, సోమప్ప, పాల్గొన్నారు.

## గురుకుల వసతి గృహం ఆకస్మిక తనిఖీ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**



నార్కట్ పల్లి మండల కేంద్రంలోని బాలుర గురుకుల వసతి గృహంలో విద్యార్థులకు అందించే పౌష్టికాహారాన్ని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిత రాజు యాదయ్య ఆకస్మికంగాతనిఖీచేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్తయ్య. రాధారపు బిక్షపతి. నార్కట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ గౌడ్. మిరియాల రాములు. సామ కొండల్ రెడ్డి. ఖమ్మంపాటి రాములు. పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**



నార్కట్ పల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో చెరుగట్టు గ్రామానికిచెందిన రాగిఫణి కళావతి శంకరాచారి కుమార్తె సాయి ప్రవళిక విష్ణుచారి వివాహానికి హాజరైన నల్గొండ జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి నూతన దంపతులకుశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుగట్టు మాజీ సర్పంచ్ మాల్గా రమణ బాలకృష్ణ, రేగట్టే మహేందర్ రెడ్డి, దాసోజు కోటి, సురోజు బ్రహ్మచారి, దాసోజు హరి శంకర్, దయ్యాల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బీర్ల అయిలయ్య

**యాదగిరి గుట్ట, మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్లో నవీన్యాదవ్ గెలుపు ఖాయమైందని లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం రోజు జూబ్లీహిల్స్ లోని రాజీవ్ నగర్ లో గడపగడప ప్రచారం నిర్వహించారు.జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని తెలిపారు.

# బిసి రిజర్వేషన్లపై శాశ్వత పరిష్కారం చూపాలి

**చింతపల్లి మేజర్ న్యూస్**

చింతపల్లి మండలం మాల్ వీటి నగర్ సాగర్ హైవేపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుమారు 1000 మంది బీసీ సంఘం సభ్యులతో కలిసి శాంతియుతంగా భారీ ర్యాలీని నిర్వహించారు .ఈ సందర్భంగాసామాజిక వేత్త , బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ .చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్పెండింగ్లో ఉంచి.ఎన్నికలు జరపకుండా బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరిపించాలని కోరారు. రిజర్వేషన్లను కల్పించే విషయంలో శాశ్వతమైనటువంటి పరిష్కారాన్ని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల. ఆర్మీ శ్రీను , చింతపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూల .యాదయ్య ముదిరాజ్,, జోరిగే .రామకృష్ణ నల్లగొండ మేదర సంఘం ప్రచార కార్యదర్శి, రెడ్డి .కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కాశగోని .వెంకటయ్య, రెడ్డి.యాదయ్య , లక్ష్మణ్ సాగర్, ముడిగ. మల్లేశ్, అంగిరేకుల .శ్రీకాంత్, అంగిరేకుల జగదీష్, దామెర .శాంసన్ , అంకం .శీను, చిట్టిపోలు




.వెంకటేష్ , సురిగి.జంగయ్య, జి.అశోక్ , గడ్డం. ఆంజనేయులు, అజీమ్ పాషా , రావిరాల. సీనయ్య ,గుర్రం. రాజు , కర్నాటి. గణేష్, దువ్వ. శ్రీనివాస్, .పురుషోత్తం, పున్న. నరసింహా, అంకం .చంద్రశేఖర్, రవి కూల్ డ్రింక్ , ఆర్కపెల్లి .సాయిప్రసాద్ , కుకుడాల .వినీత్, ఉడుతల .వెంకటేష్, మదారం. శివాజీ , లగోని .శివకృష్ణ , అండెకార్. నిరంజన్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏకాదశి లక్ష పుష్పార్చన పూజ

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః**



ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహులకు లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహిం చారు. ప్రధానాలయంలోని ముఖమండపంలో నయన మనోహరంగా అలంకరించిన ఉత్సవ మూర్తులకు వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ సహస్రనామలతో లక్ష పుష్పార్చన అత్యంత వైభవంగా చేపట్టారు.పాంచ రాత్ర ఆగమ శాస్త్రోక్తంగా లక్ష్మీ నరసిం హుడికి వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు.లక్ష పుష్పార్చన విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు తెలియజేసారు.లక్ష పుష్పార్చనలో, కొం డకిందసత్యనారాయణస్వామి వ్రతాలలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## నిరుపేదలకు ఉచిత బియ్యం పంపిణీ

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మునుగోడు మండలం ఇప్పర్తిగ్రామంలో ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోశనివారం ఫౌండేషన్ సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ పులకరం సైదులు నిరుపేద కుటుంబాలకు ఉచిత బియ్యం పంపిణీ చేశారు. ఈ సంద్ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఆర్థికంగా, బలహీన వర్గాల కుటుం బాలకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జుట్టు వెంకటయ్య, అన్నిమల్ల నాగరాజు, పులకరం బాలకృష్ణ, గుజ్జ మల్లేష్, పులకరం సత్తయ్య, నక్కల నరేష్, దోటి శ్రీను, జిల్లా స్వామి, అంతటి కృష్ణ, ఆడెపు సైదులు, పులకరం శ్రీకాంత్, ఆడెపు అనిల్, మేకల శ్రీను, పులకరం జానయ్య, గాదె పరుశురాములు, వర్జలా భాస్కర్, నక్కల లింగస్వామి, కట్ట శివ, రేవెల్లి బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ క్లైములను వెంటనే విడుదల చేయాలి

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః**



కార్మికుల పెండింగ్ క్లైములను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ అన్నారు. శనివారం నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాల యంలో జరిగిన కార్మికుల ముఖ్య సమావేశంలో మాట్లాడుతూ... నిత్యం ఎంతో కష్టపడి పనులు చేస్తున్న కార్మికులందరూ ప్రతి సంవత్సరం సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు.ప్రభుత్వం కార్మికులకు భరోసా కల్పించాలని, సంక్షేమ బోర్డు నుండి ప్రమాద బీమా 10 లక్షలు,సాధారణ బీమా 2 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్, కోశాధికారి గుంజ రవీందర్, కోటేశ్వరరావు,షరీఫ్ అజయ్ కుమార్, కరీముల్లా,సైదా, మట్టయ్య,నరేష్,శ్రీను, నాగమ్మ,కొండలు,కరుణాకర్ పాల్గొన్నారు.

## ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**హుజూర్నగర్ టౌన్, మేజర్ న్యూస్ః**



టిపిసిసి మాజీ జా యింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా , పట్టణ కాంగ్రెస్ అధ్య క్షుడు తన్నీరు మల్లికార్జున్,మం డల కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు , మూడోవార్డు బూ త్ ఇంచార్జ్ గంజిశివశనివారం హుజూర్ నగర్ లో మంత్రి క్యాంపు కార్యాలయంలో కోదాడ శాసనసభ సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ని కలిసి పలు విషయాలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**బీబీనగర్, మేజర్ న్యూస్:**



మండలంలోని అన్నంపట్ల, ఎర్రబెట్టితండా గ్రామాల్లో ఐకెపి సెంటర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం డి ఆర్ డి ఓ నాగిరెడ్డి పరిశీలించారు.రైతులతో మాట్లాడి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.సెంటర్లోని రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన బిల్లుల చెల్లింపుల కోసం ట్యాబ్ లో వెంటవెంటనే వివరాలు నమోదు చేయాలని సూచించారు.పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,సూచించారు.టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జ్ నవ్య,శాంత, అరుణ రైతులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ,మేజర్ న్యూస్ః**



కోదాడ మండలం అడ్లూరు గ్రామలో శనివారం శ్రీ సత్య సాయి సేవా సమితి, పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని సూర్యాపేట జిల్లా పశు సంవర్ధక అధికారి డా. దాచేపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పశుపోషకులు పశువుల యాజమాన్యంలో మెళకువలు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే పూడ్చుకోలేని నష్టాలను భరించాల్సి వస్తుందని అన్నారు. . ట్రస్ట్ వారు అందించిన పశు ఔషధాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. సకాలంలో పశువు కట్టకపోతే పశువైద్యులకి చూపించి చికిత్సచేయించాలని సూచించారు.ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, కాపుగల్లు ప్రాథమిక పశు వైద్య కేంద్రం పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డా. సిరిపురపు సురేందర్, కోదాడ మండల పశువైద్యాధికారి డా. బి . మధు, డాక్టర్ సిరిపురపు సురేంద్ర, సత్య సేవా సమితి సభ్యులు, ఇరిగేషన్ ఈ ఈ లక్ష్మారెడ్డి ,ఆంజనేయులు, శ్రీనివాస్ , రవితేజ , సిబ్బంది ఖాన్, సాయికృష్ణ, నాంచారయ్య, హరి పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు

**చింతపల్లి మెజార్ న్యూస్ః**



చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్లో చింతపల్లి విలేకరి పసునూరు .వెంకటయ్య భాగ్యలక్ష్మి కుమారుడు శివప్రసాద్, సౌమ్య వివాహ రిసెప్షన్ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల .వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ,నసర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పున్రెడ్డి .సుమతి రెడ్డి,మర్ల. నందయ్య,రాములు ఉన్నారు.

## రిషికేష్ కుటుంబానికి పరామర్శ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**



నార్కట్ పల్లి పట్టణానికి చెందిన దుర్గం రిషికేష్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గుర్రై చికిత్స పొందుతూ చనిపోయారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాల మంజుల సైదులు యాదవ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేడిపోయిన శ్రీనివాస్ యాదవ్, మట్టిపెల్లి శ్రీనివాస్ యాదవ్, నర్సిరెడ్డి, గల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్పి ఆధ్వర్యంలో గోపాష్టమి వేడుకలు

**చౌటుప్పల్,మేజర్ న్యూస్ :**



పట్టణ కేంద్రంలోని పాటిమిది ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కమిటీల ఆధ్వర్యంలో గోపాష్టమి కార్యక్రమం నిర్వహించారు.ి గోవదను అరికట్టడానికి, గోవులను రక్షించడానికి ప్రతిన భూని గోమాత పూజ చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా సేవా ప్రముఖ్ ఐలేని మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు గోరక్షణ కోసం పాటుపడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార దర్శి గరిశే శేఖర్, బజరంగ్దళ్ జిల్లా కో కన్వినర్ గోగు రవి,గోపనబోయిన నరేష్,నరేష్, బాలు, చింతల హేమంత్ పాల్గొన్నారు.

# జోనల్ స్పోర్ట్స్ మీట్ ఏర్పాట్ల పరిశీలన

**నడిగూడెం, మేజర్ న్యూస్ :**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఈ నెల 6 నుండి 8 వరకు జరగనున్నాయని జోనల్ అధికారి అరుణ కుమారి తెలిపారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని జోనస్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ నల్లగొండ,సూర్యాపేట జిల్లాల నుండి 9 పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు.నడిగూడెం, మఠంపల్లి, నిడమనూరు, కొండమల్లేపల్లి, నకిరేకల్,జీవి గూడెం, డిండి,కట్టంగూర్, సూర్యాపేట పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.స్థానిక గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్లు,పీఈటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఒలు సిహెచ్ పద్మ,,శోభ



రాణి,నడిగూడెం ప్రిన్సిపల్ చింతలపాటి వాణి,ప్రిన్సిపల్స్ సంధ్యారాణి,లలిత కుమారి,డి వెంకటేశ్వర్లు,సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## పశు ఔషధ బ్యాంకుకు చిన్నారి విరాళం

**కోదాడ, మేజర్ న్యూస్ః**




కోదాడ పట్టణం, ప్రాంతీయ పశువైద్యశాలలో నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ నకు ఒక ప్రైవేట్ పశు ఔషధ మందుల తయారీ కంపెనీకి ఏరియా మేనేజర్ గా పనిచేస్తున్న చల్లా వెంకటేశ్వర్లు తనయుడు చిన్నారి విష్ణు మహదేవాన్స్ ఏడువేల రెండు వందల రూపాయల విలువైన పశు ఔషధాలు శనివారం జిల్లా పశు సంవర్ధక అధికారిదాచేపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కాపుగల్లు ప్రాథమిక పశువైద్యకేంద్రం పశువైద్య సహాయ శస్త్ర చికిత్సలు డా సురేందర్, సిబ్బంది రాజు, చంద్రకళ పాల్గొన్నారు.

## పెరటికోళ్ల యూనిట్ల పంపిణీ

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః**



ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో మహిళలకు పెరటి కోళ్ల యూనిట్లనుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చెక్కుల రూపంలో అందజేశారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులు గా చేయాలనే సంకల్పం తో ఇందిరా మహిళ శక్తి అనే పేరుతో మహిళలకు సంబంధించి అనేక రకాల వ్యాపారాలు,చేసుకొనే అవకాశం ఈ ప్రభుత్వం కల్పించిది. దీంట్లో భాగంగానే పెరటి కోళ్ల యూనిట్ల పంపిణీ ని చేపట్టిందని బీర్ల అయిలయ్య తెలిపారు.

## పంటనష్టపరిహారం అందించాలి

**హుజూర్నగర్ టౌన్, మేజర్ న్యూస్ః**



ఇటీవల సంభవించిన మొంథా తుఫాను వల్ల హుజూర్నగర్ పట్టణంలో 12వ వార్డు పరిధిలోని రైతులు నష్టపోయారు. శుక్రవారం12వ వార్డు మాజీ కౌన్సిలర్ వెలిదండ సరిత - వీరారెడ్డి రైతుల పొలాల వద్దకు వెళ్లి, నేలకొరిగిన వరి పైర్లను పరిశీలించి, రైతులను పరామర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు ?10,000 నష్టపరిహారం అందించాలని ని డిమాండ్ చేశారు.

## ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

**కోదాడ,మేజర్ న్యూస్ః**



రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి అన్నారు. శనివారంఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 192 మంది లబ్ధిదారులకు రూ కోటి 93 లక్షల 2వేల 156 విలువ కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతో పాటు అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని అన్నారు.

## తహసీల్దార్‌కు దస్త్రం అందజేత

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



స్కోప్ స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న పలు సామాజిక కార్యక్రమాలపై స్థానిక తహసీల్దార్ మీరాబాయికి ఆ సంస్థ మండల కోఆర్డినేటర్ బాతరాజు నరసింహ రాజు దస్త్రం అందజే శారు. బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన విద్యార్థులను పునః ప్రవేశం చేయడం పాఠశాలల్లో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ఆమెకు వివరించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలల్లో పాటు మండల కేంద్రాల సామాజిక కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్కోప్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు.

## దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**



సుప్రీంకోర్టు చీఫ్ బిఆర్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా శనివారం హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ సభలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లాఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గూడెపు పాండు, అడ్డగూడూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్,అధికార ప్రతినిధి పనుమటి సతీష్ నాయ కులు గూడెపు పరమేష్ ,గూడెపు నాగరాజు,గజ్జెల్లి క్రిష్ణ,గూడెపు నరేష్ పాల్గొన్నారు

## బీసీ ఉద్యమం గ్రామస్థాయిలో నడవాలి

**తుంగతుర్తి, మేజర్ న్యూస్ః**



బీసీ ఉద్యమం ప్రస్తుతం హైదరాబాద్ నగరానికి పరిమితం అయిందని అది గ్రామస్థాయిలో విస్తరించినప్పుడే ఫలితం ఉంటుందని బీసీజేఏసీ రాష్ట్ర కన్వీనర్ పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ అన్నారు. బీసీ రాజ్యా ధికారం సాధిస్తే అన్ని కులాలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ప్రజ లకు ఏర్పడాలని అప్పుడే బీసీ ఉద్యమంలో అందరూ పాల్గొంటారని చెప్పారు. కులాల మధ్య సమన్వయం కుదరాల్సిన అవసరం నాయకులకు ఉందన్నారు.

## ఎకరాకు 40 వేల నష్టపరిహారం అందించాలి

**నూతనకల్, మేజర్ న్యూస్ః**




తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు 40 వేల నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో వర్షాలతో దెబ్బతిన్న వరి పంట పొలాలను నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామ సురేందర్ రెడ్డి,ఉప్పుల పరమేష్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, అనంతుల రాఘవులు, సామ వెంకటరెడ్డి, కూసు రామచంద్రు,పెద్దింటి జగన్ రెడ్డి, జటంగి సురేష్, రేసు జనార్దన్, దగ్గుల రామచంద్రు,ఉప్పుల మల్లయ్య, సామ శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులున్నారు.

## స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి నిత్య కళ్యాణం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**



స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం జగదేక చక్రవర్తి ఆయన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు స్వామివారికి పట్టు పితాంబరాలు దరించేసి నవరత్న ఖచిత స్వర్ణా భరణాలతో పరిమళభరిత పుష్పమా లతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కల్యాణ మహెూత్సవాన్ని అర్చకులు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బాబాను దర్శించుకున్న డీకే అరుణ

**చింతపల్లి, మేజర్ న్యూస్ః**



బిజెపి జాతీయ నాయకురాలు,ఎంపి డీకే .అరుణ చింతపల్లి సాయి బాబానుదర్శిం చుకొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు ఆశీర్వ దిం చి, సాయి ఫోటో అంద జేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ బీజేపీ నాయకులు దావ. శ్రీనివాస్, చింతపల్లి మండల అధ్యక్షుడు నగేష్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# అవినీతి రహిత సమాజ స్థాపనే విజిలెన్స్ లక్ష్యం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**

నీతి, నిజాయితీతో పాటు అత్యున్నత ప్రమాణాలు కాపాడుటకు విజిలెన్స్ వ్యవస్థ కృషి చేస్తుందని, అవినీతి రహిత సమాజ స్థాపనే విజిలెన్స్ లక్ష్యం అని వినియోగ దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ అన్నారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన , ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా విజిలెన్స్ వారోత్సవాలు జరుపుకుంటున్నామని ఆయన అన్నారు .1999 నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ చివరి వారం (27) మొదలుకొని నవంబర్ ( 2 ) మొదటి వారం వరకు విజిలెన్స్ వారోత్సవాలు జరుపుకుంటామని ఆయన తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్రంలో స్టేట్ విజిలెన్స్ కమిషన్, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో విజిలెన్స్ కమిటీ లను ఏర్పాటు చేసి అవినీతి, అక్రమాలు జరుగకుండా చూస్తారని అన్నారు ప్రతి ఒక్కరూ పాల్గొని, విజిలెన్స్ వ్యవస్థ పై విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.



## బిఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం

**మునుగోడు,మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో శనివారం మునుగోడు మండలానికి చెందిన బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మందులసత్యం విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలఆరు గ్యారంటీల కార్డును చూపిస్తూ ఏ ఒక్కటి నెరవేర్చలేదని,ప్రభుత్వం మోసం చేసిందని వివరించారు.ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలుసుకుంటూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ స్టూడెంట్ యూనియన్ (టిఎస్ యు) రాష్ట్ర అధ్యక్షు డు నల్గొండ అంజి,బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మాదనబో యిన పర మేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్,అంజి, కరుణాకర్,గుర్రాల సురేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ఇక ఆకలి బాధలు ఉండవు

**వలిగొండ, మేజర్ న్యూస్ః**



కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక ప్రతి నిరుపేదలకు రేషన్ కార్డు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే, ఈరోజు ప్రతి పేదవాడు కిరాణా దుకాణం వెళ్లకుండా రేషన్ షాప్ లో ఇచ్చే సన్న బియ్యంతో కడుపు నిండా తింటున్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో పప్పు చక్కెర కూడా పంపిణీ చేయడానికి కార్యాచరణ సిద్ధం అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఇక ఆకలి కేకలు, ఆకలి భాధలు ఉండకుండ చూడటానికి తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం గా ఉంది. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా శనివారం జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపల్ పట్టణం,జంఖానాగూడ రేషన్ షాప్ 11 వ నెంబర్ నందు ఉచితంగా సంచుల్లో రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో 19 వ వార్డ్ మాజీకౌన్సిలర్ వడిచర్ల కృష్ణ యాదవ్ లక్ష్మి, ఉడుత రమేష్, మొహమ్మద్ అఖిల్, ఇట్టబోయిన మహేష్, నీలం నర్సింగ్ రావు, నీలం నరసింహ, కడారి శివ, నీలం సాలమ్మ, నీలం మనమ్మ,నీలం రాధ, ఇట్టబోయిన విజయలక్ష్మి,ఇట్టబోయిన శైలజ, ఇట్టబోయిన లలిత తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీరు రాక రైతుల ఆందోళన

**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః**



గరిడేపల్లి మండలం గానుగబండ గంగానగర్ గ్రామాల రైతులు జాన్పాడు మేజర్ నుండి గానుగ బండ కాలువకు సాగర్ నీరు రాక 50 ఎకరాల పొలాలు ఆర్ ఫోర్ తూము కింద ఎండి పోతున్నవని ఈ వర్షాకాలం నీరు సక్రమంగా లేక పొట్ట దశలోనే ఆగిపోయినవని చిన్న సన్నకారు రైతులు బావులు బోర్లు లేక తమకున్న ఎకరం రెండెకరాలు పంటను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడదని ఏం చేయాలో దిక్కుతోచక తలలు పట్టుకున్నారు. ఈ విషయమై చాలాసార్లు ఏఈకి విన్నవించిన ఎప్పుడూ సక్రమంగా నీరు ఇవ్వలేదు ఎన్ఎస్పి అధికారుల తీరుపైయిన వారు ఆగ్రహం చెందారు. ఎన్ఎస్పి అధికారులు సిబ్బంది నీరు నిర్వహణ పట్టించుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ముండ్ల లచ్చయ్య కొత్తపల్లి నరసయ్య పోకల సాంబయ్య ముండ్ల లక్ష్మయ్య ఈద వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు నరసింహారావు తదితరులు వెంటనే నీటిని వదిలి మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరారు

## హరీష్‌రావును పరామర్శించిన వెంకట్‌గౌడ్

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**



మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను మాజీ భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బ గాని వెంకట్ గౌడ్ మాజీ భువనగిరి వ్యవసాయః మార్కెట్ డైరెక్టర్ మాదారం రాము కుమార్ శనివారం మధ్యాహ్నం మాజీ మంత్రి హరీష్ రావు ని వారి నివాసంలో పరామర్శించారు. అనంతరం వారి తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## సమాచార హక్కు చట్టంపట్ల నిర్లక్ష్యం

**తుంగతుర్తి, మేజర్ న్యూస్ః**



తుంగతుర్తి మండలంలో సమాచార హక్కుచట్టం పట్ల ప్రభుత్వ అధికారులు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీకార్యాలయాలు, రెవెన్యూ,వ్యవసాయ,విద్య,గ్రామా భివృద్ధిశాఖలఆఫీసుల్లోఆర్టీఐ సమాచార బోర్డులు కనిపించడంలేదు.

## ఆర్థికంగా ఉన్నవారు పేదవారిని ఆదుకోవాలి



**చండూర్ మేజర్ న్యూస్ః**

గాంధీజీ ఫౌండేషన్ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం లో భాగంగా శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 23 వ నెల పంపిణీ చేయడం జరిగింది. చండూరు ఎంఈఓ ఉట్కూరి సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ 23నెలల నుండి ప్రతి నెల ఒకటవ తేదీన 30 మందికి నిత్యవసర సరుకులు పంచడం అభినందనీయమని అన్నారు. ఆర్థికంగా ఉన్న వారు ఇటువంటి సమాజ సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా ఫౌండేషన్ 23 నెలలుగా 7,00,000 రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను, వేసవి కాలంలో చలివేంద్రాన్ని, చనిపోయిన పేద కుటుం బాలకు ఆర్థిక సహా యాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

**ఆలేరు, మేజర్ న్యూస్ః**



జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) ఆదేశాల మేరకు ఆలేరు మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మెటీరియల్ సప్లై దారులు, పంచాయతీ కార్యదర్శులు మరియు వార్డు అధికారులతో చర్చ జరిపారు.పేద కుటుంబాలు నిర్మించుకునే ఇండ్ల కోసం మెటీరియల్ అధిక ధరలకు కాకుండా తక్కువ ధరలకు అందించాల్సిందిగా ట్రేడర్స్,మేస్త్రీలకు సూచనలు చేయడం జరిగింది.అలాగే ఇసుక రవాణా కూడా తక్కువ ధరకు సరఫరా చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా అందరూ సహకరించాలని అధికారుల ఆదేశాలు జారీ చేయబడ్డాయి.ఈ సమావేశంలో ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్,తహసీల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,ఎంపీవో, ఏఈ,ఏఎస్ఐ,ట్రేడర్స్ యజమానులు,ఇటుక బట్టి యజమానులు,మేస్త్రీలు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పోరాట వేగుచుక్క డివైఎఫ్ఐ

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భువనగిరి మండలం, హనుమాపురం గ్రామంలో డివైఎఫ్ఐ జెండావిష్కరణ నిర్వహించి అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాటం చేసే యువజన సంఘం డివైఎఫ్ఐ అని డివైఎఫ్ఐ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేయడంలో డివైఎఫ్ఐ పాత్ర కీలకమని వారు అన్నారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, జిల్లా నాయకులు కుసుమ మధు. తోటకూరి రమేష్. మోటే చందు. వేణు మనీ. సందీప్. బన్నీ భాను తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల మౌలిక సదుపాయాలు నిర్వహణపై అవగాహన

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**

మండల విద్యా వనరుల కేంద్రం గరిడేపల్లి నందు మండల విద్యాధికారి పాను గోతు చత్రు నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల మౌలిక సదుపాయాల సంబంధించి యుడెస్ ప్లస్ ఆన్లైన్ లో ఎంటర్ చేయాలని అందరు ప్రధానోపాధ్యాయులకు ఆర్పీల ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షలను నిర్వహించి మార్కులను ఆన్లైన్లో పొందుపరచాలని లేఖ నోత్సవం కార్యక్రమం లో భాగంగా ప్రతి విద్యార్థి యొక్క చేతిరాతను మెరుగుపరచడానికి ఒకటికి నాలుగు సార్లు వ్రాయించడం ద్వారా విద్యార్థుల యొక్క జ్ఞాపక శక్తి పెరుగుతుందని అన్నారు.హ్యాండ్ రైటింగ్ మంచిగా ఉన్న విద్యార్థులను ప్రోత్సహించాలని లైబ్రరీ పుస్తకములను ఉపయోగించుట ద్వారా విద్యార్థులకు రాయడం చదవడం రెండు వచ్చే అవకాశం ఉందని, గణితతోత్సవ కార్యక్రమ భాగంగా చతుర్విధ ప్రక్రియలు చేయించాలని ,అటెండెన్స్ ప్రతిరోజు 100% హాజరు నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. సువర్ణ, ప్రధానోపాధ్యాయులు కే.కనకయ్య, పి. వీరబాబు పిచ్చయ్య, కే. బాల సైదిరెడ్డి కే .హైమావతి, సిహెచ్. సైదులు ఎం. రాజారావు ఆర్పీలు ఆర్ రవీందర్ రెడ్డి, జి. దయాకర్ కో ఆరినేటరూ కే .నాగేంద్ర సిఆర్పిలు ఏ.అశోక్ కుమార్ ఆర్.రాములు జి. వెంకటేశ్వర్లు వై .ఉమ పాల్గొన్నారు.



# బీర్ల ఫౌండేషన్ బియ్యం అందజేత

**ఆలేరు, మేజర్ న్యూస్:**



ఆలేరు మున్సిపల్ రెండో వార్డ్ పరిధిలోని సోమరాజుగూడెం కాలనికి చేసిన పర్రె రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని స్థానిక నాయకులు పరామర్శించారు.బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం నుఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీర్ల యువసేన నాయకులు పర్రె రమేష్ కర్రె అజయ్,అందె అఖిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వానరాసి మార్క్, మోతె వెంకటేష్,గ్యార సిద్ధులు,పర్రె రాజు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో చింతల వెంకటేశ్వర్ రెడ్డి

**భువనగిరి, ప్రతినిధి మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత కి మద్దతుగా బోరబండ డివిజన్ లోని పలు కాలనీలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు చేసిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వం చేసిన అభివృధి ఏమీ లేదనికాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో చేస్తున్న అరాచక పాలనను దృష్టిలో పెట్టుకుని జూబ్లీహిల్స్ ప్రజలు నవంబర్ 11న నిర్వహించే ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ను కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులు ఎండి జానీమియా, కార్తీక్,యాదగిరి, వినోద్, హమీద్, భువనగిరి జిల్లా నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ,కుత్బుల్లాపూర్, పాల్గొన్నారు.

# రాక్ వుడ్‌లో జిల్లా స్థాయి యోగ పోటీలు

**బీబీనగర్, మేజర్‌న్యూస్:**



మండలంలోని లక్ష్మీదేవిగూడ గ్రామ పరిధిలో గల రాక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం జిల్లాస్థాయి యోగ పోటీలను యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ చందుపట్ల అనూష,నేషనల్ రిఫ్రీ పవన్ కుమార్,వినోద్ కుమార్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ పోటీలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రామానాయుడు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు యోగ కార్యక్రమాలు చేయడం వలన శరీరం దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని దాంతో విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు.జిల్లాలోని మొదటిసారిగా యోగ పోటీలు మా పాఠశాలలో జరగడం ఆనందంగా ఉంది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సి.ఇ.ఒ సుబ్రహ్మణ్యం,ప్రిన్సిపల్ శ్రీరంజిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ అవగాహన సదస్సు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్**




భువనగిరి కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో శనివారం నిర్వహించిన ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ భారతీయ సాక్షా అభినయం బి ఎస్ ఏ ల పై జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు పాల్గొని ప్రారంభించి అనంతరం అవగాహన సదస్సుపై క్లాస్ బోధించారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గంట విద్యాసాగర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బొల్లపల్లి కుమార్ నాగారం అంజయ్య కుక్కదువు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**గుండాల, మేజర్ న్యూస్:**



మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు. గుండాల మండల బ్రాహ్మణ పల్లి గ్రామం లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,కార్యక్రమంలో భాగంగా సుమారు 182 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ పబ్బ రమేష్ గోపాలమిత్రలు కిష్టయ్య , శ్రీను,నరేష్,సోమాశేఖర్ , రైతులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న వెంపటి గ్రామ యువత

**తుంగతుర్తి మేజర్ న్యూస్**



మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బొజ్జ మహేష్ తీవ్ర అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గతంలో అతని భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందింది.నిరుపేద కుటుంబానికి చెందిన వారికి "రెక్కాడితే గాని డొక్కాడని" దీనస్థితిలో ఉన్న కుటుంబం వారిది. దానికి తోడు ఇద్దరు చిన్నారులు. తల్లిదండ్రులు మృతి చెందడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ బిడ్డల దీనగాథను యువతకు విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేసి ప్రతి ఒక్కరూ ఆర్థిక సహాయాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ యువత అందరూ కలిసి రూ.30000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం మృతుడి పిల్లలకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో కూరపాటి సోమేష్, కొండగట్టుకుల పరుశురాం, పుల్లూరు వెంకన్న, గుండ గాని శ్రీను, వెలమ మోహన్, నోముల మధుకర్, అబ్బ గాని మహేష్, కొండగడుపుల నాగయ్య, తప్పెట్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నూతనకల్, మేజర్ న్యూస్:**



రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని టీక్యాతండా లో ఆగ్రోఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు.ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389 బి గ్రేడ్ ధాన్యానికి రూ.2369 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మల్లారెడ్డి,చంద్రశేఖర్, నిర్వాహకులు చిత్తలూరి నారాయణ, దామోదర్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,లవకుశ,నరసింహ నాయక్,మోహన్ నాయక్ రైతులు ఉన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక

**గుండాల, మేజర్ న్యూస్:**



యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన ట్రాక్టర్స్ యూనియన్ రెండవ వర్గానికి అధ్యక్షులుగా మబ్బు యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ట్రాక్టర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ కు ఉన్న సమస్యల పట్ల నిరంతరం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యమగాని బాలు గౌడ్, తుంగ నరేష్,గడ్డమీది బలరాం గౌడ్,మరాఠీ రమేష్,మురారి రాజు, అంగడి రవి,తోటకురి మహేష్,ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ట్రాక్టర్స్ యజమానులు డ్రైవర్లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# యువతకు శిక్షణతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః**

సెట్విన్ ఆధ్వర్యంలో చదువుకున్న యువత, విద్యార్థులకు వివిధ కోర్సులలో శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ప్రత్యేకించి విద్యార్థినులకు పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్య పూర్తయిన తర్వాత వెంటనే ఉద్యోగ అవకాశాలు లభించేలా ఒక ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. శనివారం ఈ విషయంపై సెట్విన్ ప్రతినిధులు, జిల్లా అధికారులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ముందుగా సెట్విన్ ద్వారా నిర్వహించే కోర్సులు , వాటికి సంబంధించిన అర్హతలు, ఇతర వివరాలతో జిల్లాలోని అన్ని సంక్షేమ కళాశాలలు, పాఠశాలలు, కేజీబీవీ లలో అవగాహన కల్పించాలని, ఇందుకుగాను ఒక షెడ్యూల్ రూపొందించాలని, వచ్చేవారం ఈ అవగాహన కార్యక్రమం ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని , సెట్విన్ ప్రతినిధి రెనుకను ఆదేశించారు. అలాగే విద్యార్థులతో పాటు, చదువుకున్న నిరుద్యోగ మహిళలు మహిళా ప్రాంగణంలో బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర కోర్సుల లో శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించాలని, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఈ విధమైన శిక్షణ తరగతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు . జిల్లాలోని అన్ని సంక్షేమ శాఖల అధికారులు ,ఆర్‌సిఓలువారి విద్యాసంస్థల్లోని విద్యార్థులు మధ్య లో బడి ఎం మానేసిన వారు ఆయా కోర్సులలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతకుముందు సెట్విన్ ప్రతినిదిధిఇ రేణుక మాట్లాడుతూ చదువుకున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సాంకేతిక నైపుణ్యం ఉంటే జీవితంలో రాణించడానికి అవకాశం ఉందని, సెట్విన్ ద్వారా సుమారు 30 కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, తమ శిక్షణ కాలం కేవలం మూడు నుండి ఆరు నెలలు మాత్రమే ఉంటుందని, దీని ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి డిప్లమా సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని, ఐదవ తరగతి మొదలుకొని ఇంటర్ ఆపై పాసైన వారందరికీ నామమాత్రపు ఫీజుతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు వారి విద్యను పూర్తి చేసుకున్న వెంటనే ఈ కోర్సులకు సంబంధించి సర్టిఫికెట్ వస్తుందని తద్వారా వారికి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిపిఓ వెంకయ్య, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, డిటిడిఓ చత్రు నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ సి ఓ లు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలను అందించాలి

**కనగల్, మేజర్ న్యూస్ః**



భవన నిర్మాణం నిర్మాణం వెల్ఫేర్ బోర్డ్ స్కీములను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలని జీవోను 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అందివ్వాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు కనగల్ మండల మహాసభ ఏర్పాటు చేశారు మల్లెపల్లి వెంకటయ్య అధ్యక్షతన కనగల్ సిఐటియు ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం సహజ మరణం శాశ్వత పాక్షిక అంగవైకల్య స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను ఇస్తూ జీవో నెంబర్ 12 ను ఇచ్చి 346.36 కోట్లు క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్గు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం జరిగింది. ఇదేనా ప్రజాపాలనని ప్రశ్నించారు లక్షలాది మంది నిర్మాణ రంగ కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికులకు సంక్షేమానికి కాకుండా ప్రైవేటు కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు. సిఎస్సి హెల్త్ చెకప్ పేరుతో 450 కోట్లు కాజేసారని అన్నారు .కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్లో ఉన్నాయన్నారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగా కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని గడువు దాటిన 12 లక్షల కార్డులకు రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలో ఆపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు .అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా 12 మందితో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి కానుక లింగస్వామి. మల్లెపల్లి వెంకటయ్య. దాసరి నరసింహ.. కట్ట ధనలక్ష్మి. కొప్పొలు యాదయ్య. కన్నబోయిన శంకర్. బోకర్ లింగయ్య. బైరవని కాశీగౌడ్, కొప్పుల కృష్ణ, గడ్డం స్వామి, పులిజాల నర్సింగ్, సత్తయ్య, విజయ్, నాగరాజు, దొమ్మాటి శేఖర్, నరసింహ పాల్గొన్నారు.

## అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

**నాగారం, మేజర్ న్యూస్ః**




మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూర్యాపేట అడిషనల్ పీడీ శిరీష అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక తనిఖీలలో కొన్ని అవకతవకలకు జరుగుతున్నాయని మండిపడ్డారు. రికార్డ్ లు సక్రమంగా లేకపోవడంతో బిల్లులు చెల్లింపుల లో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ లకు పంచాయతీ కార్యదర్శి జరిమానా విధించారు. పనిలో పురోగతి సాధించాకపోతే వేటు తప్పదు అని అన్నారు. క్యాటిల్ షెడ్ల నిర్మాణం చేపట్టక ముందే బిల్లులు మంజూరు చేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను రికవరీ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్యం ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మొక్కల పెంపకాలలో తగు జాగ్రత్తలు తీసుకొని మొక్కల సంరక్షణకు కాపాలధారులను ఎంపిక చేయాలని సూచించారు. అనంతరం మేట్లు మాకు గత సంవత్సరం రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లోఅసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆశ అంబుడ్స్ మెన్ లచ్చిరాం నాయక్ జూనియర్ క్వాలిటీ కంట్రోలర్ రామకృష్ణ ఎంపీడీవో భీమ్ సింగ్ ఏపీవో రవి ఎస్ఆర్పి మన్నె సాయిలు,సామాజిక తనిఖీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఉపాధి సిబ్బంది,మరియు వివిధ గ్రామాల ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయాలి

**నూతనకల్, మేజర్ న్యూస్ః**

అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న హైదరాబాద్ లోనీ ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాషనపల్లి మల్లయ్య ఏలేటి నారాయణరెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 3న మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇట్టి సమావేశానికి సంఘ సభ్యులు హాజరుకావాలని వారు కోరారు.

## కూలీ కుటుంబానికి అండగా డా.విజయ్‌కుమార్

**మోటకొండూర్, మేజర్ న్యూస్ః**



ఇందిరమ్మ ఇంటి నిర్మాణ సమయంలో కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ కరీం కుటుంబానికి సుప్రజ హాస్పిటల్ నాగోల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. శిగ విజయ్‌కుమార్ గౌడ్ రూ. 20వేలు ఆర్థిక సహాయం శనివారం అందించారు. ఈ కార్యక్రమంలోఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, కాంగ్రెస్, మాజీ సర్పంచి కల్లూరి సత్యనారాయణ, గ్రామస్తులు గంధమల్ల గిరి, గంధమల్ల లింగస్వామి, రహీం. ఉన్నారు.

## చిన్ననాటి స్నేహితురాలకి ఆర్థిక సహాయం

**మునగాల, మేజర్ న్యూస్ :**



మునగాల మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో తమ తో పాటు పదోతరగతి చదువుకున్న స్నేహితురాలైన బుర్రి సైదమ్మ ఇల్లు ఇటీవల కరెంట్ షాట్ తో కాలిపోవడం జరిగిన విషయం తెలుసుకొని . తోటి స్నేహితులు స్నేహితురాలికి సహాయం చేయాలనే ఆలోచనతో తనకు చదువు నేర్పిన గురువులు జాన్మీయా , మౌలానా , నిరంజన్, స్నేహి తులు కలిసి ఆ యొక్క కుటుంబానికి 55 వేల రూపాయలు కలెక్ట్ చేసి శనివారం సైదమ్మ ఇంటికి వెళ్లి ఆయొక్క ఎమౌంటును ఆ కుటుంబానికి అందజేశారు, ఈ కార్యక్రమంలో రేష్మ ,జరీనా, పద్మ, లక్ష్మి వీరబాబు ,లక్ష్మయ్య, సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే సామాగ్రి అందించాలి

**వలిగొండ, మేజర్ న్యూస్ః**



తెలంగాణలో సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోవాలనుకునే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రభుత్వం మరో గొప్ప ఊరట కలిగించింది. నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో.. యాదాద్రి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో జలంధర్ రెడ్డి నేతృత్వంలో ట్రేడర్స్ యజమానులు మేస్త్రీలు ఇటుక బట్టి ఇసుక యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంట్, స్టీల్ వంటి కీలక వస్తువులను తక్కువ ధరలకే అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అందుకు మీరు కూడా సహకారం అందించి పేదవారికి ఆర్థిక భారం తగ్గే విధంగా సహాయపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ ఏఈ కిరణ్ ట్రేడర్స్ యజమానులు ఇటుక బట్టి యజమానులు మేస్త్రిలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుని పలకరించి.. ధాన్యం రాశిపోసి..



సూర్యాపేట రూరల్ మేజర్ న్యూస్

టేకుమట్ల గ్రామం వద్ద జాతీయరహదారిపై బ్లాక్ స్పాట్స్ ను, రోడ్డు ప్రమాద స్థలాలు, భద్రత చర్యలను పరిశీలించడానికి వచ్చిన జిల్లా ఎస్పీ నరసింహ రైతులను పలకరించి వారితో ముచ్చటించి వారి ధాన్యాన్ని రాసి పోశారు. ఒక రైతుగా ఉన్న అనుభవం కెమెరాకు చిక్కింది.. ధాన్యం పోగు చేస్తున్న రైతుతో ఎస్పీ నర్సింహ ఐపీఎస్ గారు ముచ్చటించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు వ్యవసాయంలో మంచి రకమైన ధాన్యాన్ని ఎంచుకుని మంచి దిగుమతి పొందాలి, విత్తనాల కొనుగోలు ధాన్యం అమ్మకాల విషయంలో ఎక్కడ కూడా దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన వంగూరి నాగేష్ కుటుంబ సభ్యులకు శనివారః మాజీ సర్పంచ్ పకీరు లావణ్య దేవేందర్ రెడ్డి రూ. 5000 లు ,వాకిటి జంగారెడ్డి రూ. 5000 లు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి రవీందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ నోముల శ్రీనివాస్ రెడ్డి ,గొంగిడి వెంకట్ రెడ్డి ,నాంపల్లి కృష్ణారెడ్డి ,మునుకుంట్ల శ్రీనివాస్ గౌడ్ ,మునుకుంట్ల శ్రీనివాస్ గౌడ్ ,మునుకుట్ల మల్లేష్ గౌడ్ ,వంగూరి స్వామి, మల్లేష్ ,దోసపాటి కృష్ణ ,అంజయ్య ,కొయ్యడ బాలరాజు ,దుబ్బాక ఐలయ్య ,కందుకూరి సైదులు ,కిషన్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:



అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకుపౌష్టికరమైన ఆహారం అందించాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూధాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో భావన రుషిపేట కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో సర్వే నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యకరమైన భోజనం పప్పు దినుసులు ,పాలు,గుడ్డు, బాలామృతం, డ్రింకింగ్ వాటర్ అనేక సదుపాయాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అంగన్వాడి టీచర్లకు నెలల కొద్దిగా జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల నాయకులు పోతగల నరసింహ ,గోరుగంటి ముత్యాలు,అంగన్వాడి టీచర్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## మాసపత్రిక మూడవ సంచికను ఆవిష్కరించిన దేవాదాయ శాఖ కమిషనర్

యాదగిరి కొండ, మేజర్ న్యూస్.



ఎస్. హరీష్ దేవాదాయ శాఖ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి శనివారం రోజు ఏకాదశి సందర్భముగా శ్రీ స్వామి వారి లక్ష పుష్పార్చనలో పాల్గొన్నారు. అనంతరం దేవస్థాన యాదగిరి మాసపత్రిక మూడవ సంచికను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన ప్రధాన అర్చకులు సురేంద్రచార్యులు, యాదగిరి మాసపత్రిక ఎడిటర్ ఈశ్వర్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలు

భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛంతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్ ,పర్నే మల్లారెడ్డి ,బండి కృష్ణ గౌడ్, యాదగిరి ,పెద్దిరెడ్డి యాదగిరి, నోముల ఉపేందర్ రెడ్డి ,కల్కూరి శ్రీకాంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ ప్రింటింగ్ దుకాణం ప్రారంభం

యాదగిరిగుట్ట మేజర్ న్యూస్ః



యాదగిరిగుట్టలో సీనియర్ జర్నలిస్టు బూడిద శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్షర ఫ్లెక్సీ ప్రింటింగ్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, అదనపు కలెక్టర్ భాస్కరరావు జర్నలిస్టు నేతలు, ఆస్కానీ మారుతి సాగర్, గుండు ముత్తయ్య గౌడ్, గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు, సిఐలు శంకర్ గౌడ్ , భాస్కర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాలవారు జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దోమల నివారణ చర్యలు ముమ్మరం

ఆలేరు, మేజర్ న్యూస్:



జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ యాదాద్రి భువనగిరి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆదేశాల మేరకు శనివారం నాడు ఆలేరు పురపాలక సంఘ పరిధిలో దోమల నివారణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం 1వ మరియు 12వ వార్డుల్లో దోమల నివారణ స్ప్రే చేయడం,అలాగే 5వ,7వ వార్డుల్లో బ్లీచింగ్ పౌడి చల్లడం జరిగింది. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే దిశగా పురపాలక శాఖ విస్తృత చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ బి. శ్రీనివాస్,వార్డు అధికారులు,శానిటేషన్ జవాన్లు ఏ. శివుడు, పి. ప్రసాద్ మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. పట్టణంలో పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు నిరంతరం కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :



నార్కట్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం నాడు కార్తీక ఏకాదశి సందర్భంగాసామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని దేవస్థానం పూజారి కారంపూడి నరసింహచార్యులు, కారంపూడి వేణుచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ దోసపాటి ప్రసాదు, అమంవాది రాములు,బండారు రాంబాబు రాజ్యలక్ష్మి , యాద వెంకన్న సునీత, రాము శ్రీలత, దోసపాటి విష్ణుమూర్తి,పసునూరి శ్రీనివాస్, సామ కొండల్ రెడ్డి, రాధారపు బిక్షపతివిజయలక్ష్మి, బండారు శ్రీనివాసులు,గొర్రె వెంకన్న, పాల్గొన్నారు.